TELUGU ANDHRA PRADESH – (107)

MARKING SCHEME

CLASS - XII (2025-26)

---

**(SECTION –A)విభా గం – ఎ**

**1).ఈ క్రింది గద్యాంశాలను చదివి, ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానములు గుర్తించి రాయండి** **6X1 = 6M**

i. దశరాజ్ఞ యుద్ధం ఎందుకు జరిగింది?

(బి) సుధాముడు తన పురోహితుడిని మార్చడం వలన

ii. 2. వర్ణ వ్యవస్థ గురించి వివరించినది ఏది ?

(డి)పురుష సూక్తము

iii. 3.మలివేద కాలం ఋగ్వేద కాలానికి ఏ విధంగా మార్పు చెందింది?

( బి) విరుద్ధంగా

iv. 4. రాజరిక పాలన ఏ కాలంలో ఆరంభమైంది.

(సి)మలివేద కాలంలో

v. 5. ఋగ్వేద కాలంలో......

(బి) స్త్రీ స్వాతంత్ర్యం ఉన్నది.

vi. పురుష సూక్తము ఏ వేదంలో ఉన్నది?

(బి) ఋగ్వేదం

**OR ( లేదా)**

i) వేద వ్యాసుడు ఎవరి అంశతో జన్మించాడు ?

i. (డి) నారాయణుని

ii). బాసర క్షేత్రం ఏ జిల్లాలో ఉంది ?

ఎ) ఆదిలాబాద్

iii). ఉత్తర భారతదేశం లో సరస్వతీ దేవి ఆలయం ఎక్కడ ఉంది ?

(సి) కాశ్మీరు

iv) కలిదోష నివారణ చేయగలిగిన నది ఏది ?

(డి) గౌతమీ నది

v) సరస్వతీ దేవి మందిరం ఎవరి దండయాత్రలో నాశనం అయింది

ఎ) తురుష్కులు

vi) ఎవరిని అధి దేవతగా పూజిస్తారు?
బి) మహా సరస్వతీ

**2. ఈ క్రింది గద్యాంశాలను చదివి, ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానములు గుర్తించి రాయండి**
**6X1 = 6M**
ప్రశ్నలు
i) మతం కంటే విజ్ఞానం గొప్పది అని అన్నది ఎవరు?
(సి) గరికపాటి
ii) పై పేరాలో సహస్రావధాని ఎవరు?
(బి) గరిక పాటి
iii) విష్ణు మహేశ్వరుల వంటి వారు ఎవరు?
(డి) ఎ మరియు సి
iv) పురాణాలలోని విషయాలను చక్కని పోలికలతో చెప్ప గలిగే వారు ఎవరు?
(ఎ) చాగంటి
v) వేదాలను ఇప్పటి నాగరికతకు అన్వయించి చెప్పగలిగే వారు ఎవరు?
(సి) గరికపాటి
vi) జ్ఞాన యోగి ఎవరు?
(డి) శివుడు

**OR ( లేదా)**

i) శత్రువులను ఎక్కడి వరకు తరిమి వేశారు ?
ఎ ) వర్జీనియా వరకు
ii) శత్రువులు తరిమి వేయబడ్డారని తెలిసి ఊరట పొందింది ఎవరు ?
సి) లింకన్
iii) మంత్రివర్గ సమావేశం ఎప్పుడు జరిగింది ?
డి) సెప్టెంబర్ 22
iv) యూనియన్కి లొంగని రాష్ట్రాలు ఏవి ?
బి)దక్షిణాది రాష్ట్రాలు
v) లింకన్కు లేఖ రాసిన నీగ్రో నాయకుడు ఎవరు ?
సి) ఫ్రెడరిక్ డగ్లస్
vi) లింకన్కు పూర్తి సహకారం ఇస్తామన్నది ఎవరు?
బి) నల్ల జాతి వారు

**విభాగం – బి (SECTION - B)**

**3. ఈ క్రింది వానిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి వ్రాయండి**

**6X1=6M**

i. చంపక మాల పద్య పాదంలో గల గణాలు ఏవి ?

(ఎ) న జ భ జ జ జ ర
ii. ఆది లఘువుగా గల గణం ఏది?
(బి) య గణం
iii. ఆట వెలది పద్యం దేనికి చెందినది?
(సి) ఉపజాతి
iv. తేటగీతి పద్యం లక్షణము కానిది?
(బి) ప్రాస నియమం ఉంటుంది

v. మత్తేభం పద్యంలో ఎన్ని మాత్రలు ఉంటాయి?
సి) 120
vi. రెండక్షరాల గణం గల వృత్త పద్యం ఏది?
డి) ఉత్పల మాల
vii. ఒకటి, మూడు పాదముల యందు మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు గల పద్యమేది?
బి) ఆటవెలది

**4. ఈ క్రింది వాటిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి వ్రాయండి.**

**6X1=6M**

i. "మా బావిలో పాతాళ లోకం కనిపిస్తుంది" దీనిలోని అలంకారాన్ని గుర్తించండి?
(బి) అతిశయోక్తి అలంకారం
ii."రేవంత్ చొక్కా మల్లె పూవులా ఉంది"ఇది ఏ అలంకారమునకు చెందినది?
(బి) లుప్తోపమాలంకారం
iii. "హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా!"దీని లక్షణాన్ని గుర్తించండి?
(బి) విశేషాన్ని సామాన్యం చేత సమర్థించడం
iv. ఉపమానానికి, ఉపమేయానికి అభేదం చెప్పే అలంకారం ఏమిటి ?
(డి) రూపకాలంకారం
v. ఊహ ప్రధానంగా ఉండే అలంకారం ఏది?
(సి) ఉత్ప్రేక్షాలంకారం
vi." రాజు కువలయానందకరుడు" ఏ అలంకారానికి ఉదాహరణ?
(బి) శ్లేషాలంకారం
vii. వర్ణ్యము అనగా
(సి ) ఉపమేయం

## విభాగం – సి ( SECTION - C)

**5. ఈ క్రింది ఆంగ్ల గద్యాంశమును తెలుగు లోనికి అనువదించండి.**

**1X5= 5M**

ఒకప్పుడు అయోధ్యలో హరిశ్చంద్రుడు అనే గొప్ప ధైర్యవంతుడు ఉండేవాడు. రాజు తన నిజాయితీ మరియు శ్రద్ధగల ప్రవర్తనకు ప్రసిద్ధి చెందాడు. అతని పాలనలో, అతని ప్రజలందరూ రాజు పట్ల చాలా సంతోషంగా మరియు సంతృప్తిగా ఉన్నారు. రాజ్యం చాలా సుభిక్షంగా మరియు అభివృద్ధి చెందింది. ఒకసారి దేవతలందరూ రాజును పరీక్షించాలని నిర్ణయించుకున్నారు, కాబట్టి వారు తమకు సహాయం చేయమని విశ్వామిత్ర మహర్షిని అభ్యర్థించారు. ఒక మంచి రోజు రాజు సమీపంలోని అడవికి వేటకు వెళ్ళాడు, అక్కడ అకస్మాత్తుగా ఒక స్త్రీ అరుపు వినిపించింది. రాజు వెంటనే ఆ స్త్రీలకు సహాయం చేయడానికి వెళ్లి విశ్వామిత్రుని ఆశ్రమానికి పరిగెత్తాడు. దీంతో ఋషి ధ్యానానికి భంగం కలిగి కోపంతో ఎర్రగా మారిపోయాడు. మహర్షి కోపాన్ని చల్లార్చేందుకు హరిశ్చంద్రుడు తన రాజ్యమంతా విశ్వామిత్రునికి దానం చేస్తానని చెప్పాడు. ఋషి అంగీకరించాడు మరియు బయలుదేరే ముందు కొంత దక్షిణ (ఫీజు) అడిగాడు. తన మొత్తం రాజ్యాన్ని ఇచ్చిన రాజుకు ఇవ్వడానికి ఆస్తులు లేవు.

**6.ఈ క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.**

**1X6=6M**

i. **<u>వార్తా పత్రికలు</u>**

**<u>జ ఉపోద్ఘాతం</u>**: వార్తలను అందించే పత్రికలను వార్తా పత్రికలు అంటారు .

**<u>వార్తాపత్రికలు-వ్యాప్తి</u>**:

ప్రాచీనకాలంలో వార్తలను రేరవేయడానికి జంతువుల్ని పక్షుల్ని వాడేవారు. "వార్తాహరులు, "రాయబారులు" ఉండేవారు. కానీ విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందిన తర్వాత అప్పటి నుంచి 'అచ్చు' ప్రాముఖ్యత లభించి వార్తా పత్రికల వ్యాప్తి జరిగింది. యంత్రాలు వెలుబడ్డాయి.

**<u>పత్రిక ప్రారంభము - కృషిచేసినవారు</u>**:

ప్రపంచంలో మొట్టమొదటగా వెనీస్ నగరంలో వార్తాపత్రిక ప్రారంభించబడిందని చెప్పాడు. సుమారు క్రీ.శ. 1020 నాటికి వార్తా పత్రికలు వచ్చినట్లు తెలుస్తోంది. భారతదేశంలో మొదటి వార్తాపత్రికగా "ఇండియా గెజిట్" అని కొందరు, "బెంగాల్ గెజిట్" అని మరికొండడు పేర్కొంటున్నారు. క్రీ.శ. 1850 నుంచి మన దేశంలో పత్రికల ప్రచురణ అధికమైంది. కాశీనాధుని నాగేశ్వరరావు, ముట్నూరి కృష్ణారావు, భాసా సుబ్బారావు సి.వై చింతామణి, గోదా, నార్ల వెంకటేశ్వరరావు, నండూరి రామమోహనరావు, పొత్తూరి వెంకటేశ్వరరావు. ఎ.బి.కె. ప్రసాద్ మొదలైనవారు సంపాదకులుగా తెలుగువార్తా పత్రికల ప్రాచుర్యానికి ఎంతో కృషి చేశారు.

**<u>విశేష ఆదరణ పొందిన వివిధ తెలుగు పత్రికలు</u>** :

ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఈనాడు, ఆంధ్రభూమి, వార్త అనే దినపత్రికలు తెలుగునాట విశేష ఆదరణ పొందాయి.

**<u>వార్తా పత్రికల వల్ల లాభాలు</u>**:

1. మానవుడి మేధ వికసిస్తుంది.
2. ఆర్థిక, రాజకీయ, విద్యా, క్రీడ, వ్యవసాయ, సాహిత్యాదిరంగాలలోని విషయాలు క్షుణ్ణంగా తెలుసుకోవచ్చు.
సమాజంలో అట్టడుగున పడి కనిపించని వాస్తవాలెన్నో పత్రికల ద్వారా తెలుస్తాయి.
4 రచయితలకు, యువతకు, కళాకారులకు విద్యార్థులకు నిరుద్యోగులకు, వ్యాపారవేత్తలకు, రైతులకు ఇంకా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు వార్తాపత్రికలు కరదీపికలు.
5. జాతీయాభివృద్ధికి, జాతి సమైక్యతకి దోహదపడతాయి.
6. ప్రభుత్వానికీ ప్రజలకీ మధ్య వారధి వలె తోడ్పడతాయి. అంటే ప్రభుత్వ పథకాలూ, లోపాలూ ప్రజలకి తెలియజేస్తాయి. ప్రజల కష్టనష్టాలు, సమస్యలూ, అభిప్రాయాలూ ప్రభుత్వానికి తెలియజేస్తాయి.
కొన్ని పత్రికలు నిష్పాక్షికంగా ఉండి అధికారుల అవినీతిని, అక్రమాలను బహిరంగపరుస్తున్నాయి. మరికొన్ని అశ్లీలానికీ, నీతిబాహ్యమైన అంశాలకీ ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛని కాపాడాలి. సంపాదకులు, పత్రికా నిర్వాహకులు పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగం చెయ్యకుండా నైతిక బాధ్యత కలిగివుండాలి.

**ii. ప్రకృతి వైపరీత్యాలు**

**జ ఉపోద్ఘాతము** : నింగి, నేల, నీరు, నిప్పు, గాలి మొదలైన వాటిని పంచభూతాలు అంటారు. ఈ పంచభూతాల కలయితే ప్రకృతి. జీవరాశి జన్మించటానికి అభివృద్ధి చెంది సుఖంగా జీవించటానికి తగిన వనరులన్నీ ప్రకృత ప్రసాదిస్తున్నది. జీవరాశి తన జీవనాన్ని సుఖంగా సాగించటానికి ప్రకృతి సహకరిస్తూ ఉంటుంది. కానీ అప్పుడప్పుడూ అలా సహకరించకపోవటమే కాదు, కోపించినట్లు భయంకర విలయం సృష్టిస్తుంది. అటువంటి పరిస్థితులనే 'ప్రకృతి వైపరీత్యాలు' అంటారు.
**విషయ విశ్లేషణ** : అతివృష్టి, అనావృష్టి, వరదలు, ఉప్పెనలు, సునామీలు, తుఫానులు, భూకంపాలు, కార్చిచ్చులు, పిడుగుపాట్లు మొదలైనవి ప్రకృతి వైపరీత్యాలు. ఈ వైపరీత్యాలలో దేనినీ మానవుడు నివారించలేడు. అతివృష్టి, అనావృష్టి, వరదలు, ఉప్పెనలు, తుఫానులు మొదలైన వాటిని గురించి ముందుగా తెలుసుకుని వాటి నుండి

తప్పించుకోవటానికి ప్రయత్నించవచ్చు. భూకంపాలు, కార్చిచ్చులు ఎప్పుడు వస్తాయో, ఎలా వస్తాయో ముందుగా కనిపెట్టడానికి ఇంతవరకు ఎలాంటి సాధనాలు లేవు.
ప్రకృతి వైపరీత్యాల వలన కలిగిన నష్టాలు: 1967లో రాయలసీమ ప్రాంతంలో వర్షాలు పడక కరువు పరిస్థితులు
ఏర్పడ్డాయి. 1977వ సంవత్సరం నవంబరు 19వ తేదీన ఆంధ్రప్రదేశ్లోని కృష్ణాజిల్లా దివిసీమలో ఉప్పెన వచ్చి గ్రామాలకు గ్రామాలే కొన్ని సముద్రంలో కలిసిపోయాయి. ఆనాడు మరణించిన వారి సంఖ్య లక్షల్లో ఉంది. ఆనాడు ప్రకృతి చేసిన బీభత్సాన్ని నేటికీ ఆ ప్రాంత ప్రజలు మరువలేకపోతున్నారు.
2000వ సంవత్సర ప్రాంతంలో రాజస్థాన్లో వర్షాలు సరిగ్గా పడక పొలాలన్నీ బీడు భూములయ్యాయి. పశువులకు తినడానికి మేత కూడా దొరకక ఎన్నో లక్షల పశువులు ప్రాణాలు కోల్పోగా వాటిని గుట్టలు గుట్టలుగా చేసి తగలబెట్టడం జరిగింది. ఈ విధంగా రాజస్థాన్పై ఆనాడు ప్రకృతి కన్నెర్ర జేసింది.
2001వ సంవత్సరం జనవరి 26వ తేదీన గుజరాత్లో భయంకరమైన భూకంపం సంభవించి లక్షల మంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్నది. ఒకసారి బీహార్లో వచ్చిన భూకంపానికి రైలు పట్టాలు కూడా మెలికలు తిరిగిపోయాయి.
2005లో ఆంధ్రరాష్ట్రంలో, తమిళనాడు, కర్ణాటకలోనూ వర్షాలు అధికంగా పడడంచేత అనేక ప్రాంతాలు జలమయమై ప్రజా జీవనం అస్తవ్యస్తమైంది. చాలామంది ప్రజలు, పశువులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. కోట్ల కొలది రూపాయల ఆస్తినష్టం జరిగింది. అంటువ్యాధులు ప్రబలాయి.
2013లో ఉత్తరాఖండ్ లో కురిసిన భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగి పడడం వలన భయంకరంగా వరదలు వచ్చి జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. ప్రభుత్వ నివేదికల ప్రకారం సుమారుగా 5,700 మంది చనిపోయారు. 2004 లో భారతదేశం ఎదుర్కొన్న సునామీ తరువాత ఇదే అత్యంత భయంకరమైన విపత్తు.
2014లో హుద్ హుద్ తుఫాన్ ప్రభావం వల్ల మన రాష్ట్రంలోని విశాఖపట్నం కకావికలయ్యింది. చెట్లన్నీ నేల కూలాయి. పచ్చదనం కనుమరుగైంది. జన జీవనం స్తంభించింది. కొన్ని వేల కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. ఇటీవల అమెరికాలో సంభవించిన తుఫానులు- హరికేన్, రీటా వంటి రాకను ముందుగానే తెలుసుకోవడం వల్ల ఆయా ప్రాంతాలలోని ప్రాణి కోటిని, ఆస్తిని చాలా వరకు కాపాడగలిగారు. మన ఆసియా తూర్పు ప్రాంతంలో ఏర్పడిన సునామీ వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం బాగా జరిగింది. దీని వల్ల ఇండోనేషియా, శ్రీలంక, భారత్ వంటి దేశాలు కూడా నష్టపోయాయి.

<u>**ముగింపు**</u> : భూకంపాలు, జలప్రళయాలు, అగ్ని ప్రమాదాలు (కారిచ్చులు) ఈదురుగాలులు, పిడుగులు పడటం వంటి ప్రకృతి వైపరీత్యాలు ఇటు మానవకోటికి, అటు పశు పక్ష్యాదులకు హాని చేస్తున్నాయి. వీటి నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే ఒక్కటే మార్గం. అది ప్రకృతిని ఎటువంటి హాని చేయకపోవడం, తల్లిలాంటి ప్రకృతిని కాపాడుకోవాలి.
ప్రకృతిని కాపాడుదాం మనల్ని మనం కాపాడుకుందాం. వృక్షో రక్షతి రక్షితః

**iii. జాతీయ సమైక్యత**

**జాతీయ సమైక్యత**

**జ** **<u>ఉపోద్ఘాతం</u>** : ఒక దేశంలోని ప్రజా సమూహాన్ని జాతి అని అంటారు. ఆ జాతి యందలి ప్రజలందరు కలసి మెలసి ఒక్కటిగా ఉండటాన్ని 'జాతీయ సమైక్యత' అని అంటారు. జాతి అనేది పుట్టుక, మతం, కులం, భాషను బట్టి నిర్ణయించడం జరగదు. ఒక ప్రభుత్వం పరిపాలనలో స్పష్టమైన సరిహద్దుల నడుమ జీవించే ప్రజాసమూహాన్ని ఒక జాతిగా లెక్కించవచ్చు. ఈ సమూహంలో విభిన్న మతాలు, కులాలు, భాషలు గల వారు కలిసి ఉండవచ్చును. ఈ విధంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడాన్ని 'జాతీయ సమైక్యత' అంటారు. మనది సువిశాలమైన భారతదేశం. విభిన్న మతాలకు, కులాలకు, భాషలకు నిలయం. భిన్న ప్రాంతాలలో విభిన్న ఆచార సంప్రదాయాలు, నాగరికతా సంస్కృతులు విరాజిల్లుతున్నాయి. అయినా కన్యాకుమారి నుండి కాశ్మీరం వరకు గల ప్రజా సమూహం భారత జాతిగా పరిగణింపబడుతున్నది.

ఐకమత్యమే మహాబలం, జాతి మొత్తం ఒక్క త్రాటిపై ఉంటే అద్భుతాలు సాధించవచ్చు. కలసి ఉంటే కలదు సుఖం, కాని దురదృష్టవశాత్తు మన ప్రాచీన భారతదేశంలో అనైక్యత అధికంగా ఉండేది. అందువల్లనే పరదేశీయులు మనదేశాన్ని ఆక్రమించుకొని చాలా కాలం పాలకులై పెత్తనం చెలాయించారు.

భారతదేశంలోని పాలకులు పరస్పరం కలహించుకొని, విదేశీయుల ప్రవేశానికి, వారి ఆధిపత్యానికికారకులయ్యారు. ఆనాడు మహమ్మదీయ రాజులు మొదలుకొని ఫ్రెంచి, డచ్చి, పోర్చుగీసు, ఆంగ్లేయుల వరకు మనదేశాన్ని నిరాటంకంగా పరిపాలించడానికి కారణం జాతీయ సమైక్యత లోపించి ఉండటమే. ఈ విషయం గ్రహించిన మన జాతిపిత మహాత్మాగాంధీ భారతజాతిని ఒక త్రాటిపై నడిపించి జాతీయ సమైక్యతకు కృషి చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడ నెహ్రూ, పటేల్ మొదలగు జాతీయ నాయకులు ఈ కృషిని కొనసాగించారు. భారత జాతిని ఒక గొడుగు క్రిందకి తెచ్చి జాతీయ సమైక్యతకు దోహదం చేశారు. ఈనాటి పరిస్థితులు గమనిస్తే వారి కృషి సంపూర్ణంగా నెరవేరలేదని చెప్పవచ్చు. సుమారు నూట ఇరవై ఒక్క కోట్ల జనాభాతో, ఇరవై తొమ్మిది రాష్ట్రాలతో కూడిన భారతదేశంలో జాతీయ సమైక్యత కొరవడింది. కాశ్మీరులో ఉగ్రవాదులు, కొందరు వేర్పాటు వాదులు, మతోన్మాదులై రక్తపాతాన్ని సృష్టిస్తున్నారు. అస్సాంలో ఉల్ఫా తీవ్రవాదులు. పశ్చిమ బెంగాల్లో గూర్ఖాలాండ్ ఉద్యమకారులు దేశంలో కల్లోలం సృష్టిస్తున్నారు. పవిత్రమైన వేద భూమిగా ప్రఖ్యాతి గాంచిన మన భారత భూమి, ప్రస్తుతం స్వార్థపరుల అరాచకాలతో వేర్పాటు ఉద్యమాలకు, కులమత ద్వేషాలకు ఆలవాలమై పోయింది. శాంతిభద్రతలు కరువైపోయాయి. జాతి సమైక్యతకు చిచ్చు పెడుతున్నారు.

**<u>ముగింపు</u>** : మన భారత ప్రభుత్వం ఈ విషయం గమనించి జాగ్రత్త వహించాలి. ప్రజల్లో ప్రాంతీయ, కుల, మత, భాషా విద్వేషాలను రూపుమాపడానికి కృషిచేయాలి. మనుషులంతా ఒక్కటే అనే భావాన్ని ప్రజల హృదయాల్లో హత్తుకొనేటట్లు విస్తృత ప్రచారం చేయాలి. విద్యాలయాల్లో, ఉద్యోగాలకై చేసే దరఖాస్తుల్లో కుల మత ప్రసక్తి లేకుండా చేయాలి. అప్పుడే మనం జాతీయ సమైక్యతను సాధించగలం. దేశాన్ని ప్రగతి

మార్గంలో నడిపించగల నాయకులు కావాలి. 'భాషలు వేరైనా భావం ఒక్కటే' అని భారతీయులందరూ భావించాలి. మన రాజకీయ నాయకులు కూడా స్వార్థ ప్రయోజనాలు వదిలి పెట్టాలి. కొంతమంది స్వార్ధపరులైన నాయకులు భాషాద్వేషాలు, మతకలహాలు, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతున్నారు. ఇటువంటి సంఘటనలు జాతీయ సమైక్యతకు గొడ్డలి పెట్టు. అటువంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పాలి. దేశరక్షణకు, గౌరవ ప్రతిష్ఠలకు జాతీయ సమైక్యతే పునాది అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.

**iv. ప్రపంచ శాంతి**

**జ ఉపోద్ఘాతము** : దేశం సుభిక్షంగా ఉన్నప్పుడే దేశాభివృద్ధి సాధ్యమగును. ప్రపంచమునందలి ప్రజలు యుద్ధములు వంటి ఉపద్రవములకు గురికాకుండా సహజీవనము చేయుచు, శాంతితో సుఖజీవనము చేయుటను ప్రపంచశాంతి అని అందురు. ప్రాచీన కాలమునుండి మన భారతీయులు శాంతి ప్రియులని విశ్వవిఖ్యాతి గడించినారు. నేటి ఈ అణుయుగమున యుద్ధము వలన కలుగు నష్టములు యుగయుగములకైనను తీరనివి. అందుచేత ఈనాడు ప్రపంచ ప్రజలందరు శాంతిని కోరుచున్నారు. అలజడులు, యుద్ధాలు ఏర్పడి ప్రాణభయంతో ఉండే మానవుడు తన పనులనే తాను సరిగా నెరవేర్చలేదు.

భయరహితమైనపుడు, శాంతి సుస్థిరంగా ఉన్నప్పుడు మానవ మెదడు చురుకుగా పనిచేసినప్పుడు పరిశోధనలు, ప్రణాళికలు ఫలిస్తాయి. అన్ని రంగాలలో దేశం వికసించి అభ్యుదయ పథంలో పయనిస్తుంది.

**అగ్రరాజ్యాల యుద్ధకాంక్ష** : రష్యా, అమెరికా వంటి అగ్రరాజ్యములు తమకు గల ఆయుధ, ఆర్ధిక బలములతో చిన్న రాజ్యముల వారిని తమవైపుకు త్రిప్పుకొని వారిలో వారికి కలహములు పెట్టి ప్రపంచ శాంతికి భంగము కలిగించుచున్నవి. రష్యా, చైనా, అమెరికా వంటి అగ్రరాజ్యములు అణుశక్తితో అణ్వాస్త్ర నిర్మాణమును జోరుగా సాగించుచు, ఆటంబాంబులు, హైడ్రోజన్ బాంబులు మొదలగు ప్రమాదకరములగు ఆయుధములను తయారు చేసి నిల్వ చేయుచున్నారు. రష్యా, అమెరికాలు తమ సిద్ధాంతములకు అనుకూలమైన రాజ్యములతో కూటములను తయారు చేసినవి మన భారతదేశము వంటి దేశములు అలీన సంస్థను స్థాపించి శాంతికై చేయు ప్రయత్నములకు, అగ్రరాజ్యములు అడ్డు తగులుచున్నవి.

**ప్రపంచ శాంతికి ఆటంకం కలిగించే ప్రముఖ సమస్యలు**: ఇరాన్ ఇరాక్ యుద్ధము, ఇజ్రాయల్ - పాలస్తీనా యుద్ధము, రష్యా ఉక్రెయిన్, పాకిస్తాన్- ఇస్లామిక్ బాంబుతయారీ, శ్రీలంక తమిళుల సమస్య, దక్షిణాఫ్రికా వర్ణ వివక్ష, పంజాబులోని టెర్రరిస్టుల చర్యలు మరో ప్రపంచ యుద్ధము జరుగునేమో అని భయమును కలిగించుచున్నవి.

**ప్రపంచశాంతికై భారతదేశము చేసిన కృషి** : ప్రపంచ శాంతికై మన తొలి ప్రధాని శ్రీ నెహ్రూగారు పంచశీల సూత్రములను సూచించి శాంతి దూతగా కొనియాడబడినారు. వారి అనంతరం శ్రీలాల బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ గార్లు కూడా విశ్వశాంతికి శక్తి వంచన లేకుండా కృషి చేసి, అంతర్జాతీయ రంగములో ప్రపంచశాంతికి భారతదేశం ఎనలేని సేవలు చేయడానికి తోడ్పడినారు.

## విభాగం– డి ( SECTION - D)

**7. ఈ క్రింది వాటిలో రెండు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**
**2X5=10M**

### i.పూర్వ కాలంలోని వేడుకలు, వినోదాల గురించి రాయండి?

**జ**. పూర్వకాలంలో వేడుకలు, వినోదాలు ఎలా ఉండేవో, ప్రాచీన ప్రబంధాల వల్ల కొంత తెలుస్తుంది. ప్రాచీన కాలంలో వసంతోత్సవం, శరదుత్సవం రోజులు, గొప్పవేడుక రోజులు. వసంతోత్సవం, మన దేశంలో వెయ్యి సంవత్సరాల పూర్వం నుండీ, జరిగేది. అయినా రెడ్డిరాజుల కాలంలో, దానికి కొత్త అందము, శోభ వచ్చాయి.

**శరదుత్సవము** : శరదృతువులో జరిగే ఈ ఉత్సవాలకు, మహాలక్ష్మి, పండుగలు, దేవీ నవరాత్రములు అని పేర్లు. మన పండుగలు అన్నీ, మతమునకు సంబంధించినవే. ఈ పండుగలలో, ప్రజలు మంచిబట్టలు కట్టుకొని, అలంకారం చేసుకొని, వేడుకలు, వినోదాలతో కాలం గడుపుతారు. గ్రామంలోని దేవుడి కల్యాణం, గ్రామదేవత జాతర, కూడా పండుగల వంటివే. ఈ పండుగరోజుల్లో వీధి నాటకాలవారు, తోలుబొమ్మలవారు, దొమ్మర వాండ్రు వచ్చి, ఆటలు ఆడి, ప్రజలను సంతోషపెట్టే ఆచారం ఉండేది. గ్రామ సమూ హి మాన్యం" వల్ల వచ్చే ఆదాయాన్ని, పై విధమైన ఆటపాటలు ఖర్చులను గ్రామస్థులు ఉపయోగించేవారు. వినోద ప్రదర్శకులకు సంవత్సరానికి ఇచ్చే వర్తనలు ఉండేవి. ప్రతి ఏటా ఉచితంగా వీరు ప్రదర్శనలు ఇచ్చి, వీరు ఉరు తమ వర్తనలను తీసుకువెళ్ళేవారు.

మకరసంక్రమణము (సంక్రాంతి) కూడ, గొప్ప పండుగ. దీనిని 'పెద్ద' పండుగ' అనేవారు. ప్రతి ఇంటికీ, సంక్రాంతికి ధాన్యం వస్తుంది. గ్రామములో ప్రతి ఇంటినీ పసుపు, కుంకుమలతో, సున్నం పూతలతో, ముగ్గులతో కప్పులు పండుగగా అలంకరిస్తారు. భోగి, పెద్ద పండుగ, కనుమ అనే మూడురోజులూ, సంక్రాంతి పండుగ రోజులు, తెలుగుదేశము, వ్యవసాయ ప్రధాన దేశము, వ్యవసాయానికి, మేలు జాతి ఎద్దులు అవసరము. మేలు జాతి ఎద్దులను తయారు చేసుకోడానికి, పూర్వం కొన్ని గ్రామాల్లో, మాన్యములు ఉండేవి. ఈ మాన్యాన్ని గెలుపెద్దుల మాన్యము' అనేవారు. కనుమ పండుగరోజున, పశుప్రదర్శనము, ఎద్దుల పందెములు, జరిగేవి. పరుగు పందెములో గెలిచిన ఎద్దు కల ఆసామికి, ఆ సంవత్సరానికి, ఆ "గెలుపెద్దెల మాన్యము"ను, ఇచ్చేవారు. మరుసటి సంవత్సరం, మరొకరి 'ఎద్దు గెలిస్తే, ఆ మాన్యమును అతనికి ఇచ్చేవారు.

**కోడిపందెములు**: సంక్రాంతికి జరుపుకొనే వేడుకల్లో, 'కోడిపందెముల ఆటతప్పక ఉండేది. ఈ కోడిపందెములు, మన దేశంలో వేయి సంవత్సరాలకు పూర్వం నుండి ఉండేవట. 15వ శతాబ్దంలో వచ్చిన విదేశీ యాత్రికులు, కోడి పందెములను గూర్చి చెప్పారు. సంస్థానాల ప్రభువులకు, 'కోడిపోరు' చాలా ఇష్టమైన ఆట. పెద్దాపురం 'కోడిపుంజుల కథ' ప్రసిద్ధము. కోడి పోరు వల్లనే, పల్నాటి యుద్ధం జరిగింది. పూర్వం జనుల వేడుకల్లో, వృషభాల పోరు, మేషయుద్ధం, దున్నపోతుల యుద్ధం, ఏనుగుల పోరు, పొట్టేళ్ళ పోరు, వంటివి ఉన్నాయి. 900 సంవత్సరాల క్రితం, ఆనాటి జనానికి ఇష్టమైన వినోదాల గూర్చి, 'మానసోల్లాసము' అనే విజ్ఞానకోశంలో,

సోమేశ్వరభూపతి రాశాడు. ఆ గ్రంథంలో మల్లయుద్ధాలు, గజయుద్ధాలు, అశ్వయుద్ధాలు, అంబోతుల, దున్నపోతుల, పొట్టేళ్ళ, కోళ్లు యుద్ధాల గూర్చి, చెప్పారు.

**ii.వేమన పద్యాల్లోని హాస్యాన్ని వివరించండి?**

**జ** .వేమన హాస్యము, ఆయన కవిత్వానికి మెరుగుపెట్టి, దానిని మంచి emp) గలచానిగా చేసింది. ప్రాచీన కవులు, చక్కని హాస్యాన్ని కల్గించే రచనలు, చేయలేదు. ప్రాచీన నాటకాల్లోని విదూషకుడి హాస్యము, అసహ్యాన్ని కల్గిస్తుంది.

వేమన సహజంగా బోధకుడు. సంస్కర్త. అందువల్ల వేమన యందునూ, వాసురసము, కలుషితమై యుంది. వేమన, అక్కడక్కడ అసభ్య రచనలు చేశాడు. అయినా, వేమన, స్వతంత్ర బుద్ధి కలవాడు కాబట్టి, తన పని తాను మరచిపోయి, స్వచ్ఛమైన హాస్యంతో, తృప్తి కలిగించుకుంటాడు.

"క్షీర సముద్రంలో నిద్రించేవాడు, గొల్లల ఇళ్లల్లో పాలు దొంగిలించి త్రాగడం ఎందుకు ?" అని వేమన ప్రశ్నిస్తాడు 'ఎదుటి వారి సొమ్ములు ఎల్లవారికి తీపి' అని, వేమన తన ప్రశ్నకు తానే జవాబు చెప్పి, మనల్ని నవ్విస్తాడు. వేమన చెప్పిన ఈ మాటలు వింటే, అతడు ఎంతటి కృష్ణ భక్తుడైనా, నవ్వకుండా ఉండలేడు.

సామాన్యంగా ఇతరుల లోపాలను గూర్చి చెప్పి, ఆ లోపాల్ని ఖండించడానికి సిద్ధమైనప్పుడు కూడా, దానికి ఎంత కావాలో అంతటితో వేమన తృప్తిపడడు. ఆ సందర్భంలో కూడా, ఇతరులకు నవ్వు పుట్టించాలనే ఉద్దేశ్యంతో, వేమన కొన్ని కొసరు మాటలను చేర్చి వ్రాస్తాడు.

"లోభివాడిని అడగడం వల్ల ఫలితము ఉండదు. అది గొడ్డుటావును పితికినటువంటిది. అలాగే అది మేక మెడలోని చన్నులు త్రాగడం వంటిది" అని చెపితే చాలు. కాని వేమన అంతటితో తృప్తి పడలేదు.

**iii. తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి ?**

**జ**. బిపిన్ చంద్రపాల్, వందేమాతరం ఉద్యమ ప్రచారానికి ఆంధ్రకు వచ్చినప్పుడు, చిలకమర్తి లక్ష్మీ నరసింహంగారు, "భరతఖండాన్ని పాడి ఆవుతో పోలుస్తూ, చక్కని పద్యం చెప్పారు. చిలకమర్తి వారే, ప్రభుత్వం విధించిన పన్నులను గూర్చి, పద్యం చెప్పారు.

చన్నాప్రెగడ భానుమూర్తి గారు, డ్రెయిన్ సిద్ధాంతం గురించి రాశారు. వందేమాతరం ఉద్యమంలో జరిగిన స్వదేశీ ఉద్యమం యొక్క ప్రేరణతో, భానుమూర్తి గారు, దేశంలో వాడుకొనే వస్తువులు అన్నీ విదేశాల నుండి దిగుమతి కావడాన్ని, ఆక్షేపిస్తూ పద్యం చెప్పారు.

విదంబరరావు, మితవాద రాజకీయాల్ని నిరసిస్తూ, పద్యం రాశారు. ఈ విధంగా, మితవాద దశ మీదా, హెూంరూలు ఉద్యమం మీదా, కవులు పద్యాలూ, గేయాలూ రాశారు.

గరిమెళ్ళ వారు, వందేమాతరం ఉద్యమం దశలో, భారతమాత భావాన్నీ, స్వరాజ్య నినాదాన్నీ, పాటగా రాశారు.'

గాంధీజీని మించిన సామ్యవాది లేదని, "చుక్కబొట్ల సత్యనారాయణ మూర్తి గేయం రాశాడు. చంపారణ్ సత్యాగ్రహం, రౌలట్ సత్యాగ్రహం, ఖిలాఫత్ ఉద్యమం, జలియన్ వాలాబాగ్ హత్యాకాండ, చౌరీ చౌరా హింసాకాండ, వంటి వాటిపై కవులు కవిత్వం రాశారు.

సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించే వరకూ, భరతమాత పుత్రులు నిద్రపోరాదని, బలిజేపల్లి "చైతన్య గీతిక"ను ఆలపించారు. రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిర్మాణ కార్యక్రమం మీద, ఖిలాఫత్ ఉద్యమం మీద, రాశుల కొద్దీ కవిత్వాన్ని కవులు రాశారు.

రాట్నం మీదా, విదేశీవస్తు బహిష్కరణ మీదా, మద్యపాన నిషేధం మీదా, ఎంతోమంది కవులు, పద్యాలు రాశారు. గరిమెళ్ళవారు, డయ్యరును ఆంగ్లేయులు మెచ్చుకున్నప్పుడు, నిరసనగా పద్యం రాశారు. "చిల్లంగె శ్రీనివాసరావుగారు" జలియన్ వాలాబాగ్ లో సాముహిక హత్య జరిపిన డయ్యరు దుర్మార్గాన్ని, గేయంగా రాశారు.

స్త్రీలను అవమానించడం, విద్యార్థుల్ని కొరడాతో కొట్టించడం, పొట్టపై పాకించడం వంటి ఆంగ్లేయుల దుశ్చర్యల్ని ఖండిస్తూ కవులు కవితలు రాశారు. ఉప్పు సత్యాగ్రహం మీద, క్విట్ ఇండియా ఉద్యమం మీద, ఆగస్టు విప్లవం మీద, జాతీయజెండా మీద, కవులు, ఎన్నో కావ్యాలూ, పద్యాలూ రాశారు.
గరిమెళ్ళ సత్యనారాయణగారు "మా కొద్దీ తెల్లదొరతనము" అనే పాటను రాశారు. గరిమెళ్ళతో జాతీయ కవిత్వం రాసిన అనేకమంది కవులు, ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. వారు లాఠీ దెబ్బలు తిని, జైళ్ళకు వెళ్ళారు.

ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినపుడు, కవులు ఎన్నో గేయాలు రాశారు. గాంధీ హత్య జరిగినపుడు కవులు 'ఎలిజీలు', అనగా విచార గీతాలు రాశారు.
గాంధీ చరిత్రను కావ్యాలుగా, దండకాలుగా రాశారు.ఈ విధంగా తెలుగులో, జాతీయోద్యమ కవిత్వం వర్ధిల్లింది.

**8.ఈ క్రింది వానిలో ఒక దానికి అర్థ సందర్భాన్ని వివరించండి.**
**1X4=4M**

**i. ఢిల్లీ లోపల  గోలకొండ పురి నిండన్ నీ ప్రశంసలు.**

**జ. <u>పరిచయం</u>**: ఈ వాక్యం డాక్టర్ సి. నారాయణ రెడ్డి గారిచే రాయబడిన చాటువులు అనే పాఠ్య భాగం లోనిది.

**<u>సందర్భం</u>** : సూరన కవి చాటువులను గురించి కవి తెలియు జేయు సందర్భంలోనిది

**<u>భావం</u>** :  ఢిల్లి నగరంలో హైదరా బాదు వద్ద గల గోలకొండ పట్టణం లోనూ నిన్ను గూర్చి నిండుగా ఉన్నాయి అని భావం విజయ రామరాజు మొదట బాదుల్లా ఖానును పార ద్రోలిన ఉదంతాన్ని సూరన కవి చెప్పారు అని భావం

**ii. ప్రతి సంవత్సరము గ్రామమునకు వచ్చి తమ ప్రదర్శనములనిచ్చి వర్తనలను తీసికొని పోవుచుండిరి.**

**జ. పరిచయం**: ఈ వాక్యం మల్లంపల్లి సోమేశేఖర శర్మ గారిచే రాయబడిన మన ఆటలు పాఠం లోనిది **సందర్భం:** పూర్వ కాలంలో వేడుకలు వినోదాల గురించి కవి తెలియ జేయు సందర్భం లోనిది

**భావం** : కళా నిపుణులు ప్రతీ సంవత్సరం ఉచితంగా ప్రదర్శనలు ఇచ్చి వీరు తమ వర్తనలను తీసుకు వెళ్ళేవారు.

**9 ఈ క్రింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాన్ని వ్రాయండి. 1 X 6= 6M**

**i) విపరీత ప్రతిభాష లేమిటికి నుర్వీనాథ! యీ పుత్ర గా**
**త్ర పరిష్వంగసుఖంబు సేకొనుము ముక్తాహార కర్పూర సాం**
**ద్ర పరాగప్రసరంబుఁ జందనముఁ జంద్రజ్యోత్స్నయుం బుత్ర గా**
**త్ర పరిష్వంగమునట్లు జీవులకు హృద్యంబే కడున్ శీతమే.**

**ప్రతిపదార్థం :**

ఉర్వీనాథ = భూమికి భర్తవైన ఓ రాజా!
విపరీత, ప్రతిభాషలు = విరుద్ధములయిన, మారుమాటలు
ఏమిటికిన్ = ఎందుకు ? (అటువంటి మాటలు చెప్పవద్దు. అని భావం)
ఈ పుత్ర = ఈ కుమారుని యొక్క
గాత్ర = శరీరాన్ని
పరిష్వంగ = కౌగిలించుకోవడం వల్ల కలిగే
సుఖంబు = హాయిని (సుఖాన్ని)
చేకొనుము = స్వీకరింపుము (అనుభవించుము అని భావం)
ముక్తాహార = ముత్యాలహారములున్నూ
కర్పూర, పరాగ = పచ్చకర్పూరపు, దట్టమైన పొడి యొక్క
ప్రసరంబున్ = పూతయునూ
చందనమున్ = మంచి గంధమునూ
చంద్రజ్యోత్స్నయున్ = వెన్నెలయునూ
జీవులకున్ = ప్రాణులకు
హృద్యంబే (హృద్యంబు + ఏ) = మనస్సునకు అహ్లాదాన్ని కల్గిస్తుందా ?
కడున్ = మిక్కిలి
శీతమే (శీతము + ఏ) = చల్లదనంగా ఉంటుందా ? (ఉండదని భావం)

**తాత్పర్యం :**

ఓ రాజా ! విరుద్ధాలైన మారుమాటలు ఎందుకు ? ఈ పుత్రుడిని కౌగిలించుకొని, ఈతడి కౌగిలింత వల్ల కలిగే సుఖాన్ని, అనుభవించు. ముత్యాల హారాలూ, పచ్చకర్పూరపు దట్టమైన పొడి యొక్క పూతయూ, మంచి గంధమూ,

వెన్నెలయూ, ప్రాణులకు పుత్రుని కౌగిలివలె, మనస్సుకు సుఖాన్నీ, మంచి చల్లదనాన్నీ కల్గించలేవు.

**ii) జనకుని భంగి రామ నృపచంద్రుని, నన్నును దల్లిమాఱుగాఁ గని, కొలువంగ నేర్చు గుణ గణ్యుని, లక్ష్మణు నీతి పారగున్ వినఁ గన రాని పల్కు లవివేకముచేతను బల్కినట్టి యా వినుత మహాఫలం బనుభవించితి నంచును జాటి చెప్పుమా**

<u>**ప్రతిపదార్థం**</u> :

రామ = రాముడు అనే
నృప, చంద్రుని = రాజులలో చంద్రుని వంటి సిన
జనకుని భంగిన్ = తండ్రి వలెను.
నన్ను నున్ = నన్ను (అనగా) సీతమ్మ పైన
తల్లి మాఱుగాన్ = తల్లికి బదులుగానూ (అనగా తల్లీ పరిసూ)
కని = చూసి
కొలువంగన్ = సేవించుటకు
నేర్చు = ఇష్టపడే
గుణగణ్యునిన్ = సద్గుణములచే కొనియాడదగిన వాడుమా
నీతిపారగున్ = నీతిలో మిక్కిలి నేర్పరియునూ జన
లక్ష్మణున్ = లక్ష్మణుని
అవివేకము చేతను = తెలివిలేనితనంతో
వినఁ గనరాని = అరుదైన (వినడానికి అయోగ్యమైన)
పల్కినట్టి = మాట్లాడినట్టి
పల్కులు = మాటలు
ఆ = ఆ
వినుత = ప్రసిద్ధమైన
మహాఫలంబు = గొప్ప ఫలితాన్ని (ఆ, గొప్ప పాప ఫలితాన్ని)
అనుభవించితిన్ = (నేను) అనుభవించాను.
అని = అని
చాటి చెప్పుమా = స్పష్టంగా చెప్పు

<u>**తాత్పర్యం**</u> : శ్రీరామచంద్రుణ్ణి తండ్రిగానూ, నన్ను తల్లికి బదులుగానూ చూసి, మమ్మల్ని సేవించడానికి ఇష్టపడే గుణవంతుడూ, నీతిపండితుడూ అయిన లక్ష్మణున్ని అవివేకంతో వినరాని, కనరాని మాటలు మాట్లాడినట్టి, ఆ ప్రసిద్ధమైన గొప్ప ఫలితాన్ని నేను అనుభవించానని, స్పష్టంగా చెప్పు.

**10. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి .**
**1X5 = 5M**

**i. కలేకూరి ప్రసాద్ స్త్రీలలో ఆశించిన చైతన్యం ఏమిటి?**

**జ.** కలేకూరి ప్రసాద్ స్త్రీలలో చైతన్యం రావాలని కోరాడు. స్త్రీలు అందరూ ఏకమై రాక్షసుల్లా ఆడవాళ్ళను కట్నాల కోసం పీడించే సమాజాన్ని ఎదిరించాలన్నారు. స్త్రీలూ,

పురుషులూ అనే తేడా లేకుండా, మనుషులు అందరూ సమానం. అన్న సమాజం రావాలని కోరుకున్నాడు.
ప్రస్తుతం దేశంలో ఆడదాని కన్న అడవిలో చెట్టుకే విలువ ఇస్తున్నారని ప్రసాద్ బాధపడ్డాడు.
ఆడపడుచును ఆరడిపెట్టే స్త్రీలు కూడా తమకు తమ అత్తవారింట్లో అటువంటి ఆరడియే తప్పదని గుర్తించాలని హితవు చెప్పాడు. అలాగే కోడలు బ్రతుకులో నిప్పులు పోసే అత్తగారుకూడా తమ కూతుళ్ళకూ, అత్తవారిండ్లలో అటువంటి బాధలే సంభవిస్తాయని, అప్పుడు తమకు కూడా గర్భశోకము తప్పదనీ, గుర్తించాలని, జ్ఞానోపదేశం చేశాడు.
అక్కలనూ, చెల్లెళ్ళనూ ఏడుస్తూ కూర్చోవద్దనీ, స్త్రీలపై జరిగే వరకట్న దురాచారాలను ఎదిరించాలనీ, స్త్రీలలో చైతన్యం రావాలనీ కలేకూరి ప్రసాద్ హెచ్చరించాడు.

**ii .సత్య ప్రాశస్త్యాన్ని గురించి శకుంతల ఏమని పలికింది?**
1)"మంచినీటితో నిండిన నూరు నూతుల కంటే ఒక దిగుడు బావి మేలు. అటువంటి నూరు బావుల కంటె, ఒక మంచి యజ్ఞము మేలు. అట్టి నూరు యజ్ఞాల కంటే, ఒక పుత్రుడు మేలు. నూరు మంది పుత్రుల కంటే, ఒక సత్యవాక్యము ఉత్తమము.
2) ఒక త్రాసులో వేయి అశ్వమేధాలను ఒక వైపునా, ఒక సత్యవాక్యాన్ని మరొకవైపునా, ఉంచి తూస్తే, సత్యం వైపు బరువు ఉండడం వల్ల, సత్యవాక్యము ఉన్నవైపునకే ముల్లు చూపిస్తుంది. వేయి అశ్వమేధముల కంటె సత్యవాక్యమే గొప్పదని దీనిని బట్టి తెలుస్తుంది.
3) పుణ్యతీర్థాలు అన్నింటికీ వెళ్ళడం, వేదాలను అన్నింటినీ అధ్యయనం చేయడం అనేవి, ఒక్క సత్యవాక్యంతో సమంకావు. ధర్మము బాగా తెలిసిన ఋషులు, అన్ని ధర్మాల కంటె, సత్యవాక్యమే గొప్పదని అంటారు.
కాబట్టి సత్యవాక్యము గొప్పది అని గుర్తించి, కణ్వాశ్రమంలో నీవు చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చుము. నీ కుమారుని దయతో చూడుము." అని శకుంతల, దుష్యంతునకు సత్యవాక్య ప్రాశస్త్యాన్ని వివరించి చెప్పింది.
**11.ఈ క్రింది వానిలో ఒక దానికి అర్థ సందర్భం వ్రాయండి.**
**1X4=4M**
**i. నేడు నేను నా స్థాయి కోసం వస్తువులు కొంటున్నాను.**
**<u>జ. రచయిత పరిచయము</u>** : ఈ వాక్యము 'అద్దేపల్లి రామమోహనరావు' గా 'పొగచూరిన ఆకాశం' అనే కవితా సంపుటి నుండి గ్రహించిన 'ఈదా ఎక్కడికి పోతుంది' అనే వచన కవితా ఖండికలోనిది.
**<u>సందర్భము</u>** : అంతర్జాతీయ వ్యాపారము తుఫానులా విజృంభించింది. ఆ కుఫానులో భారతీయుడు తన స్వంత ముద్రను పోగొట్టుకున్నాడు. ఇప్పుడు మానవుడు, ఒక వింత వస్తువులా తయారయ్యాడు. మనిషి ఇప్పుడు మనిషిని గౌరవించడం మానివేసి, వస్తువును గౌరవిస్తున్నాడు. విదేశీ వస్తువులను కొంటున్నాడు. పూర్వం మనుష్యులు తమ అవసరాల కోసం, వస్తువులను కొనేవారు. కాని ఇప్పుడు తన

స్థాయిని నిలబెట్టుకోవడం కోసం, మనిషి వస్తువులను కొంటున్నాడని అద్దేపల్లివారు తన బాధను వెల్లడించిన సందర్భంలోనిది.
**<u>అర్థం</u>** : నేను నా హెూదాను నిలుపుకోవడం కోసం, వస్తువులు కొంటున్నాను.
**<u>వ్యాఖ్య</u>** : అవసరం లేకపోయినా నేటి మనుష్యులు దర్జా కోసం, గొప్ప తనం కోసం వస్తువులు కొంటున్నారని భావం
**ii. వసుధాస్థలి వర్ధిల్లు బ్రహ్మ కల్పముల్**
**జ. <u>కవయిత్రి పరిచయము</u>** : ఈ వాక్యము మొల్ల రచించిన రామాయణములో సుందరకాండ నుండి గ్రహించిన, "హనుమత్సందేశము" అనే మ భాగంలోనిది
**<u>సందర్భము</u>** : సీతకు హనుమంతుడు రాముని వృత్తాంతాన్ని చెప్పి రామ) లక్ష్మణుల రూపు రేఖలను వర్ణించి చెప్పాడు. రాముడిచ్చిన ఉంగరాన్ని ఇచ్చాడు. హనుమంతుడు తన వృత్తాంతాన్ని గూర్చి సీతకు చెప్పాడు. దానితో సీత హనుమంతుడిని నమ్మి రాముడికి గుర్తుగా తన శిరోరత్నాన్ని హనుమకు ఇచ్చి హనుమంతుడిని దీవించింది. హనుమంతుడి వల్లనే తాను రాముని క్షేమాన్ని తెలుసుకొని, తాను పడ్డ బాధలను రాముడికి సీత చెప్పగల్గింది. అంత పెద్ద ఉపకారం చేసిన హనుమంతుడికి తాను ప్రత్యుపకారం ఏమీ చేయలేననీ హనుమంతుడు ఈ భూమండలంపై పెక్కు బ్రహ్మకల్పముల పాటు వర్ధిల్లాలనీ సీత హనుమంతుని దీవించిన సందర్భంలోనిది.
**<u>అర్థం</u>** : ఈ భూమిపై బ్రహ్మ కల్పాలపాటు జీవించుము.
**<u>వ్యాఖ్య</u>** : తనకు హనుమంతుడు చేసిన ఉపకారానికి బదులు తీర్చగల శక్తి తనకు లేదనీ హనుమంతుని చాలాకాలం భూమండలంలో వృద్ధి పొందుమనీ సీత దీవించింది.

**12. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి. 1X6 = 6M**

i." తెరచిన కళ్ళు " నాటికలో డాక్టరు పాత్ర స్వభావాన్ని తెలియ జేయండి?
**జ**. పై నాటికలో డా॥ సుదర్శన్, మంచి ప్రతిభ కల, కంటి డాక్టరు. ఈయన ప్రపంచ ప్రఖ్యాతి పొందిన డాక్టరు. నేత్ర చికిత్సలో కొత్త కొత్త పరిశోధనలు చేసి, విజయం సాధించాడు. వేలకు వేలు జనానికి, ఈయన చూపు తెప్పించాడు. ప్రజలు ఈయనను, ప్రత్యక్ష దైవంగా కొలిచేవారు. పుట్టుగ్రుడ్డి వారికీ, ప్రమాదంలో చూపుపోయిన వారికీ, ఆపరేషను చేసి, తిరిగి వారికి పూర్ణదృష్టిని ప్రసాదించేవాడు. కొత్త ప్రయోగాలు చేసి, పాపకు పాప వేసి కుట్టి, చూపు తెప్పించడం వంటి అసాధ్యమైన కేసుల్లో కూడా, ఈయన విజయం సాధించాడు. కాని, ఈ డాక్టరు, వట్టి స్వార్థపరుడు. తన విద్య తన వంశములో పుట్టిన వారికే నేర్పాలని, ఈయన సంకల్పం. ఈయన దగ్గర ఎంతో విశ్వాసంగా పనిచేస్తున్న, జూనియర్ డాక్టరు సత్యం, ఎంత బ్రతిమాలినా, సత్యానికి, ఈ డాక్టరు తన విద్యను కొంచెం కూడా నేర్పలేదు. కనీసం సత్యాన్ని ఆపరేషన్ థియేటర్ దగ్గరకు కూడా ఈయన రానిచ్చేవాడు కాదు. కనీసం చిన్న కేసులయినా చేయటానికి చాలిన విద్యను తనకు చెప్పమని, సత్యం ఈ డాక్టరును ప్రాధేయపడ్డాడు. ఈయన పాదసేవ చేశాడు. అంత గొప్ప విద్య, ఆ డాక్టరులోనే అంతం కారాదనీ, ఎవ్వరికైనా నేర్పమనీ, తర్వాతి వారికి అది ఉపయో గిస్తుందనీ, సత్యం ఎంతగానో ఈ డాక్టరుకి చెప్పి చూశాడు. కాని, స్వార్థంతో ఈ డాక్టరు సత్యం మాటలు వినలేదు.

సత్యం పట్టుదల గలవాడు. ప్రతిభ గలవాడు. డాక్టరుకు తెలియకుండా సత్యం, డాక్టరు రాసుకొన్న నోట్సు పుస్తకం అంతా చదివాడు. డాక్టరుకు తెలియకుండా, డాక్టరు ఆపరేషన్ చేసేటప్పుడు రంధ్రంలో నుండి చూసేవాడు. ఒక్కొక్కప్పుడు నర్సు వేషం వేసుకొని, డాక్టరుకు తెలియకుండా ఆపరేషన్ సమయంలో, డాక్టరు ప్రక్కనే ఉండి, సత్యం కంటి వైద్యంలోని మెలకువలను గ్రహించాడు.
ఒకసారి రైలు ప్రయాణంలో, ఈ డా॥ సుదర్శన్ కంటిలో, నిప్పురవ్వలు పడి, ఈతని చూపు పోయి గుడ్డివాడు అయ్యాడు. అప్పుడు తాను ఎవ్వరికీ విద్యను నేర్పనందుకు, ఈయన బాధపడ్డాడు. డాక్టరు అహంకారానికీ, అహం భావానికీ, దేవుడు శిక్ష విధించాడు. ఈ డాక్టరు విజ్ఞానాన్ని గుత్తకు తీసుకోవాలనుకున్న అవివేకి. సత్యం ఈయనకు ఆపరేషన్ చేసి, తిరిగి చూపు తెప్పించాడు. డాక్టరు సత్యాన్ని క్షమాపణ కోరాడు. విద్యను దాచిపెట్టగూడదనీ, పదిమందికీ పంచాలనీ, ఈ నాటిక మనకు సందేశం ఇస్తుంది.

**ii. 'గవేషణ ' నాటిక సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి?**

**జ.** భూలోకంలో ఒక మానవుడు, 35వ ఏట మరణించాడు. ఆ మానవుడి ఆత్మను, మృత్యుదూతలు, మరో ప్రపంచంలోని న్యాయస్థానానికి, తమ పై అధికారుల ఆజ్ఞ ప్రకారం, తీసుకువెడుతున్నారు. మధ్యలో మానవుడు లేచి, తాను బ్రతికే ఉన్నాననీ, తాను భూలోకానికి పోతాననీ, మృత్యు దూతలతో వాదించాడు. ఆ మానవుడి విషయంలో ఏదో పొరపాటు జరిగిందనీ, అతడు బ్రతికే ఉన్నాడనీ, మృత్యుదూతలు కూడా గుర్తించి, మానవుడి ఆత్మను, మరో ప్రపంచం న్యాయస్థానంలో అప్పగించారు.
అక్కడ ఆ న్యాయమూర్తి, కళ్ళులేని స్త్రీ. ఆ న్యాయమూర్తి, మానవుడి ఆత్మతో తమ లోకంలో తప్పు జరిగిందనీ, ఆ మానవుడికి, ఇంకా ఐదు సంవత్సరాలు ఆయుర్దాయం ఉందనీ, చెప్పింది. ఆ న్యాయమూర్తి చెప్పిన ప్రకారము, దేవదూతలు, మానవుడి ఆత్మను అతడి గ్రామంలో విడిచిపెట్టారు.

కాని, అప్పటికే ఆ మానవుడి శరీరాన్ని అతడి బంధువులు కాల్చివేశారు. మానవుడి ఆత్మ, తన శరీరం కోసం, వెదకింది. కానీ కనబడలేదు. మరో ప్రపంచానికి వెళ్ళి, తన శరీరాన్ని తనకు తిరిగి ఇమ్మని, న్యాయమూర్తికి ఫిర్యాదు చెయ్యాలని, మానవుడి ఆత్మ అనుకుంది. మానవుడి ఆత్మ, ధర్మదేవతను పిలిచింది. యమలోకంలో కంటికి కనబడని ఒక భటుడు నవ్వుతూ, మానవుడి ఆత్మకు కనబడింది. తనకు లంచం ఇస్తే, న్యాయమూర్తి దర్శనం ఇప్పిస్తానని చెప్పింది. మానవుడి ఆత్మ తనకు జరిగిన అన్యాయాన్ని గూర్చి, ఆ భటుడికి చెప్పింది. తన శరీరాన్ని కాల్చివేశారనీ, తాను గబ్బిలం, కప్ప శరీరాల్లో దూరాననీ, ఆ బ్రతుకు తనకు నచ్చలేదనీ, తనకు ధర్మదేవత దర్శనం ఇప్పించమనీ, మానవుడి ఆత్మ ఆ భటుడిని ! కోరింది.

**13. ఈ క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**
**6M**

**జ i. ఆధునిక నాటక వికాసమును గురించి వివరించండి?**

నాటకం అనేది ఒక శ్రవణ సహిత దృశ్యరూపకం. జానపద కళలు విలసిల్లుతున్న రోజులలో, రాజుల పరిపాలనా కాలంలో ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. యక్షగానానికి రూపాంతరమైన నాటకానికి సూత్రధారుడే ఆయువుపట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే పరిచయం చేసుకొంటూ రంగప్రవేశం చేస్తాయి. తెలుగు నాటక రచన ఆధునిక కాలంలోనే ప్రారంభమైనట్టుగా పలువురు భావిస్తారు. పలువురు పూర్వ నాటకకర్తలు సంస్కృతంలోనే నాటకాలు రాయడం, ఆధునిక యుగారంభంతో నాటక రచన, ప్రదర్శనల ఉధృతి పెరగడం వంటివి ఈ అభిప్రాయానికి కారణాలు కావచ్చు. అయితే వినుకొండ వల్లభరాయుడు (గ్రంథకర్తృత్వంలో వివాదం ఉంది) క్రీడాభిరామం పేరిట రచించిన కృతి వీధినాటకమే. కానీ పలువురు పండితులు దీని ప్రదర్శన యోగ్యతపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. తెలుగు నాటక రచన ఆవిర్భావానికి దేశంలో విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేయడం ప్రధాన కారణమని చెప్పవచ్చు. 1857లో ముంబై, చెన్నై మహానగరాలలో భారత దేశంలోని మూడు ప్రధాన విశ్వ విద్యాలయాల అంకురార్పణ జరగడంతో ఆంగ్ల విద్యావ్యాప్తి శీఘ్రగతిని పురోగమించింది. ఇది దేశభాషలలో పండితులపై ప్రభావాన్ని చూపింది. వీరు తమ భాషలో లేని సాహిత్య ప్రక్రియలను క్రొత్తగా అవతరింపజేయడానికి పూనుకున్నారు. ఈవిధంగా తెలుగుదేశంలో ఆధునిక నాటక రచన ప్రదర్శనలకు దారితీసినవారు పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు, ప్రధానంగా పండితులు. అటువంటివారిలో కోరాడ రామచంద్రశాస్త్రి, కొక్కొండ వెంకటరత్నం పంతులు, పరవస్తు వెంకట రంగాచార్యులు, వావిలాల వాసుదేవశాస్త్రి ఆధునిక తెలుగు నాటక రచనా ప్రారంభ విషయాన ప్రథములు. కందుకూరి వీరేశలింగం, కొండుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమ కవి, వడ్డాది సుబ్బారాయుడు ఆధునిక తెలుగు నాటక ప్రదర్శనారంభ విషయంలో ప్రథములు.
ఆధునిక నాటక రచన 1860 ప్రాంతాల్లో ఆరంభంకాగా నాటక ప్రదర్శన మాత్రం 1880 లో ప్రారంభమయ్యింది. ఆధునిక కాలంలో వెలువడిన తొలి తెలుగు నాటకం "మంజరీ మధుకరీయము". దీనిని కోరాడ రామచంద్రశాస్త్రి 1860 ప్రాంతాల్లో రచించాడు. ముద్రణ మాత్రం 1908లో జరిగింది. సంస్కృతంలోనుంచి నాటక లక్షణాలను అనుసరించి తెలుగులో వెలువడిన స్వతంత్ర రచన ఇది. అదేవిధంగా 'ఆంధ్రా జాన్సన్ 'గా సుప్రసిద్ధులైన కొక్కొండ వెంకటరత్నం పంతులు 1871 ప్రారంభంలో ఆంధ్రుడైన వారణాశి ధర్మసూరి సంస్కృతంలో రచించిన "నరకాసుర విజయము" అనే వ్యాయోగమును ఆంధ్రీకరించాడు. ఇది 1872 లో ప్రకటితమయింది. అదే విధంగా రిఫార్మర్ పండిట్ అని ప్రసిద్ధికెక్కిన పరవస్తు వెంకట రంగాచార్యులు 1872 ప్రాంతాల్లో కాళిదాసు రచించిన "అభిజ్ఞాన శాకుంతలము"ను ఆంధ్రీకరించడం జరిగింది. ఇదిలావుంటే వావిలాల వాసుదేవశాస్త్రి ఆంగ్ల నాటక ఆంధ్రీకరణకు మార్గం వేశాడు. జూలియస్ సీజర్ నాటకాన్ని "సీజరు చరిత్రము" అను పేరుతో 1874 లో ఆసాంతం తేటగీతిలో ఆంధ్రీకరించాడు. ఇది 1876 లో ప్రకటితమయింది. తెలుగులో పద్య నాటకాన్ని, విషాదాంత నాటకాన్ని రచించినవారిలో వాసుదేవశాస్త్రి ప్రథముడు.

ఆధునిక నాటక రచనకు ఆద్యులు వారైతే, ఆధునిక నాటక ప్రదర్శన ఆరంభ దశకు కందుకూరి వీరేశలింగం పంతులు, కొండుభొట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమకవి, వడ్డాది సుబ్బారాయుడులు రూపకర్తలు. వీరేశలింగం సంభాషణ రూపాన "బ్రాహ్మ వివాహము" అను ప్రహసనమును తన "హాస్య సంజీవని" అను పత్రికలో రచించాడు. అనంతరం "వ్యవహార ధర్మబోధిని" అనే నాటకాన్ని ప్రకటించాడు. ఇది వ్యావహారిక భాషలో రచించబడింది. వ్యావహారిక భాషలో ఆసాంతం రచన సాగించడం ఆనాడు ఒక సాహసం. పైగా ప్రదర్శన భాగ్యం పొందిన తొలి తెలుగు నాటకమిది. 1880 లో వీరేశలింగం నాటక సమాజాన్ని స్థాపించి "రత్నావళి", "చమత్కార రత్నావళి" అను రెండు నాటకాలను ప్రదర్శించాడు. తెలుగునాట తొలి నాటక సమాజాన్ని స్థాపించిన ఘనత వీరేశలింగందే. ఇతడి స్వతంత్ర రచన అయిన "వ్యవహార ధర్మబోధిని", సంస్కృత నాటక అనువాదమైన "రత్నావళి", ఆంగ్ల నాటక అనుసరణ అయిన "చమత్కార రత్నావళి" ప్రదర్శన భాగ్యం పొందిన తొలి తెలుగు నాటకాలు. ఇది 1880 లో జరిగింది. అందుచేత 1980 వ సంవత్సరం తెలుగు నాటకరంగ శతజయంతి సంవత్సరం అయింది.

**ii.శతక లక్షణాలు తెలిపి, ఏదైనా ఒక నీతి శతకాన్ని పరిచయం చేయండి?**

**జ <u>శతక లక్షణాలు</u>**

1. శతకం అనగా 100 పద్యాలు,త్రిశతి 200లపద్యాలు, పంచశతి 500ల పద్యాలు,సప్తశతి 700ల పద్యాలు

2. మకుట నియమం( ఏకపద, అర్థపాద, ఏకపాద, ద్విపాద మకుటాలు)

3. రస నియమం( భక్తి, వైరాగ్యం, నీతి, శృంగారం)

4. ముక్తక నియమం : ఏ పద్యానికి ఆ పద్యమే స్వతంత్ర భావం ఉండటం

5.ఛందో నియమం : వృత్త, జాతి, ఉపజాతి ఛందస్సు

6. ఆత్మాశ్రయభావన నియమం

7. ఉదాహరణలతో వివరించటం

పద్యాలను బట్టి శతకాలను 15 రకాలుగా వర్గీకరించారు

1) భక్తి

2) శృంగార

3) నీతి

4) వేదాంత

5) హాస్య

6) చారిత్రక

7) కథా

8)చాటు

9) జీవిత చారిత్రక

10) స్వీయ చరిత్ర

11) వ్యాజ్య నిందాస్తుతి

12) సమస్యాత్మక

13) నిఘంటు
14) అనువాద
15) అచ్చ తెలుగు

**<u>భక్తి శతకం</u>** : శతకం అంటే, భక్తి యొక్క సారాంశాన్ని 100 ద్విపదల సమాహారంగా వ్యక్తపరిచిన గ్రంథం. పలువురు భక్తులు తమ ఇష్టదైవాలను గొప్పగా కీర్తిస్తూ శతకాలు రచించారు. శతక సాహిత్యంలో నీతి తర్వాత భక్తిదే ప్రముఖమైన స్థానం.

**14. ఈ క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి. 1X4 = 4M**

**జ i. అల్లసాని వారి అల్లిక జిగి బిగిని వివరించండి?**

అల్లసాని వారి అల్లిక జిగిబిగిని" అనే పదబంధం తెలుగు సాహిత్యంలో ప్రాచుర్యం పొందిన ఒక చలనచిత్రమైన ఉపమానాన్ని సూచిస్తుంది. ఈ పదబంధం "అల్లసాని వారి" అంటే, అల్లసాని పి. కోవూరు అనే ప్రముఖ తెలుగు కవి లేదా వారి రచనలకు చెందినది, "అల్లిక" అంటే కావ్యంలోని శైలి లేదా ఉపమానాలు, "జిగిబిగిని" అంటే సరసంగా లేదా అందంగా పలికే పదాలు లేదా సంకేతంగా వినిపించే పదబంధాలు.
ఈ పదబంధం ద్వారా, అల్లసాని వారి రచనలోని జిజిబిగిన ధ్వనులు లేదా ఉత్తమమైన శైలిలో ఆడిపోతూ ఉన్న పదజాలం, అల్లసాని యొక్క రాసిన కావ్యాల శైలి మరియు సౌందర్యం గురించి అవగాహన కల్పించేందుకు ఉపయోగించబడుతుంది.
ఈ పదబంధం సాధారణంగా ఆయా రచయితల రచనా ధోరణిని, సంకేతవిద్య, లేదా పదాల వినూత్నతను చర్చించేందుకు ఉపయోగించబడుతుంది.

**ii.చేమకూర వేంకటకవి రచనా చమత్కృతిని వివరించండి?**

**జ** చేమకూర వెంకటగవి రచన "చమకృతి" అనేది తెలుగు సాహిత్యంలో ఒక ప్రముఖ కవితా సృష్టి. ఈ రచన 20వ శతాబ్దం మధ్యలో వెలువడింది. "చమకృతి" అనేది ప్రజా భావన, సామాన్యుల కష్టాలు మరియు అనుభవాలను ప్రతిబింబించే ఒక సాహిత్య సృష్టి.
ఈ కవితలో చేమకూర వెంకటగవి సాధారణ ప్రజల జీవితాలపై చేసిన దృష్టికోణం ప్రత్యేకంగా ఉంటుంది. వారి దుర్భర పరిస్థితులను, అశాంతిని, అలాగే వారు ఎదుర్కొనే సామాజిక, ఆర్థిక సమస్యలను కవిత ద్వారా చాలా ప్రతిబింబించడమే కాకుండా, సమాజంలోని అసమానతలు, అవినీతిని కూడా ఆవిష్కరించారు.
"చమకృతి" కవితలో భావోద్వేగాల ప్రభావం, సామాజిక చింతనలు, మరియు సామాన్య ప్రజల వేదనను స్పష్టంగా తెలిపే శక్తి ఉంటుంది. కవిత యొక్క శైలీ సాధారణ ప్రజల భాషలో ఉన్నప్పటికీ, కవిత్వం లోని సూక్ష్మ భావాల ప్రభావం ఆకట్టుకుంటుంది.
భావోద్వేగం - కవితలోని వ్యక్తిగత, సామూహిక భావోద్వేగాలు.
ఈ రచన, సాహిత్యాన్ని మాత్రమే కాదు, సమాజంపై కూడా ఒక గంభీరమైన దృష్టిని పొందిస్తుంది.

**iii. సంఘ సంస్కరణకు కందుకూరి వీరేశలింగం పంతులుగారి సేవను వివరించండి?**

**జ** కందుకూరి వీరేశలింగం పంతులుగారు (1848–1916) తెలుగు సాహిత్యంలో ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, మరియు సామాజిక కార్యకర్తగా ప్రసిద్ధి చెందారు.

ఆయన వ్రాసిన రచనలతో, సమాజంలోని అన్యాయాలను, అవ్యవస్థలను, మరియు సామాజిక రుగ్మతలను విమర్శించారు. ఆయన చరిత్రలో సాహిత్యపరమైన కృషి మాత్రమే కాక, సంస్కృతీ, సామాజిక సంస్కరణలలో కూడా చాలా ప్రతిష్ఠాత్మక పాత్ర పోషించారు.

**<u>కందుకూరి వీరేశలింగం పంతులుగారి సేవలు:</u>**

**<u>సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం</u>**:
సామాజిక అసమానతలపై వ్యంగ్యరూపం: కందుకూరి వీరేశలింగం పంతులుగారు సమాజంలో ఉన్న మెలుకువలు, అస్తిత్వాలను వాస్తవానికి ఆధారపడిన దృష్టికోణంలో పరిశీలించారు. ఆయన యొక్క రచనల్లో దారుణమైన సామాజిక అన్యాయాలను, నారీత్వ హక్కుల అణచివేతను, కుల వ్యత్యాసాలను ఖండించారు.

**<u>పేదరికం మరియు దారిద్ర్యంపై అవగాహన</u>**: సామాన్య ప్రజల జీవనస్థితి, పేదరికం, దివ్యాంగుల మరియు శ్రమికుల పరాజయాలపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు.

**<u>నారీ స్వతంత్రతకు ప్రాధాన్యం:</u>**
ఆయన తెలుగు సాహిత్యంలో మహిళల హక్కులను, స్వతంత్రతను, సామాజిక సమానత్వం కోరుతూ వ్రాశారు. మహిళల విద్యను ప్రోత్సహించడం, వివాహ వ్యవస్థలో మార్పు చేయడం, మరియు వారి స్వతంత్రతను పెంపొందించడం పై ఆయన ప్రభావవంతమైన ఆలోచనలు పెట్టారు.

**<u>"రామాయణ" "భగవద్ గీత" సాహిత్య పరిణామం:</u>**
ఆయన "రామాయణం" మరియు "భగవద్ గీత" వంటి ప్రాచీన గ్రంథాలను సాంఘిక దృక్కోణంలో అన్వయించి విశ్లేషించారు, వాటిని ప్రజల దైనందిన జీవితాలకు అనువైనట్లుగా మార్చే ప్రయత్నం చేశారు.

**<u>శిక్షణ, విద్యా సంస్కరణ:</u>**

**<u>విద్య, పఠనంపై దృష్టి</u>**: ఆయన కాలంలో తెలుగులో ఆధునిక విద్యా సంస్కరణలు మరింత ప్రాధాన్యత పొందడం ప్రారంభమయ్యాయి. కందుకూరి వీరేశలింగం పంతులుగారు విద్యావ్యవస్థను సమర్థవంతంగా మారుస్తూ, యువతలో కొత్త ఆలోచనలను ప్రేరేపించారు.

**<u>పౌర హక్కుల పోరాటం:</u>**
సామాజిక హక్కులపట్ల ఉన్న అపరిచితతను, అవగాహనను ఆయన తన రచనల ద్వారా ప్రోత్సహించారు. దళితుల హక్కులపై ఆయన సార్వత్రిక పోరాటం చేశారు.

**<u>ప్రధాన రచనలు</u>**:

**<u>"రామాయణ" (తెలుగులో అనువాదం):</u>** సామాజిక సూత్రాలను ప్రజలకు చేరవేసేందుకు ఆయన ఈ రచనను ఉపయోగించారు.

** **దేశ భాష లందు తెలుగు లెస్స** **